తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
10 జనవరి 2026
పేజీలు : 8



# ప్రజా పాలనలో గ్రామస్థాయి నాయకులదే కీలక పాత్ర

○ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**పినపాక, జనవరి 09(జనంసాక్షి):** ప్రజా పాలనలో గ్రామస్థాయి నాయకులదే కీలక పాత్ర అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామంలోని జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీని బలపరిచి గెలుపొందిన సర్పంచులు, వార్డు మెంబర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, గ్రామస్థాయి పాలన బలపడితేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. సర్పంచులు, వార్డు మెంబర్లు ప్రజలకు అతి సమీపంగా ఉండే ప్రజా ప్రతినిధులని, వారి కృషి వల్లే ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరుతాయని తెలిపారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం ఉంచి గెలిపించారంటే, అది పార్టీ విధానాలకు, నాయకత్వానికి ఇచ్చిన మద్దతుగా భావించాల్సిందిగా పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో రాజీ పడకుండా పని చేయాలని, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్, విద్య, వైద్యం వంటి అంశాల్లో సర్పంచులు చొరవ తీసుకొని ప్రభుత్వ శాఖలతో మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

### మంత్రి పొంగులేటి

○మున్సిపాలిటీల అభివృద్ధికి సర్కార్ కట్టుబడి ఉంది ○ రూ.3.17 కోట్ల పనుల శంకుస్థాపనలో మంత్రి వ్యాఖ్యలు 2లో



## క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**దేవరకొండ, జనవరి 09 (జనంసాక్షి)**
క్రీడలు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.నేనావత్ అభిలాష్ నాయక్ సౌజన్యంతో శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శాలలో నేనావత్ అభిలాష్ నాయక్ ఛాలెంజర్ ట్రోఫీనీ సతీమణి జ్యోతి మరియు క్రీడాకారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్రీడాకారులతో మాట్లాడుతూ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ ట్రోఫీ ను నిర్వహిస్తున్నట్లు, క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటుఆలంపల్లి నర్సింహా, జాన్ యాదవ్, డీఎస్పీ శ్రీనివాస్, ఎన్ వి టి,కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే

# ఇంకో పార్టీకి భవిష్యత్తు ఉండదు

○మధిర అభివృద్ధి చెందితేనే భవిష్యత్ తరాలకు మంచిది
○మధిర నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలి అనుకునే వారినే గెలిపించుకోవాలి
○మధిర మున్సిపల్ కీలక నాయకుల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**మధిర, జనవరి 09 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఇంకో పార్టీ పుట్టేదే కాదు, మరో పార్టీకి భవిష్యత్తు ఉండేది కాదు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో కాంగ్రెస్ కీలక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఇతర పార్టీలు రెండు మూడు దశాబ్దాల క్రితం చేసిన ఐదు లక్షల పనిని మైకు దొరికిన ప్రతిసారి చెప్పుకుంటూ పోతారు, కానీ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంలో వెనుకంజలో ఉండటం మూలంగా ఇబ్బంది ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మధిర నగరానికి వచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రతి నాయకుడు రోజు పదిమందికి వివరిస్తే చాలని సూచించారు. మధిర పట్టణం అభివృద్ధి చెందాలి. క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంటేనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని ఆలోచించే మిగతా 2లో

### మునుగోడు నియోజకవర్గంలో

## ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలి

మునుగోడు, చండూరు, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలి
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మర్రిగూడ, జనవరి 9(జనం సాక్షి):** మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలను ఏర్పాటు చేయాలంటూ హైదరాబాదులో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య కలిశారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ను కలిశారు..మునుగోడు నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం అని మండలానికి ఇంటర్ కళశాల ఉంటే పేద విద్యార్థులు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని వీలైనంత తొందరగా ఆయా మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్ కళశాలల ను ఏర్పాటు చేయాలనీ కోరుతూ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య గారికి రిప్రెజెంటేషన్ ఇచ్చారు.

## ప్రజా పాలనలో గ్రామస్థాయి నాయకులదే కీలక పాత్ర : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



సమన్వయం చేసుకోవాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని, అందులో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండి వారి అవసరాలు తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నిజమైన విజయమని, పదవులు తాత్కాలికమైనవని గుర్తుంచుకొని సేవాభావంతో పనిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో సర్పంచులు, వార్డు మెంబర్లు చేసిన కృషిని వారు ప్రశంసించారు. రానున్న రోజుల్లో గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా గెలిచిన సర్పంచులు, వారి కుటుంబ సభ్యులను సన్మాన కార్యక్రమం సందర్భంగా ప్రజాప్రతినిధుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. తమపై పెట్టుకున్న బాధ్యతను మరింత నిబద్ధతతో నిర్వర్తిస్తామని వారు తెలిపారు. మొత్తంగా ఈ బయ్యారం జీవిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, గ్రామస్థాయి పాలనకు మరింత బలాన్ని చేకూర్చినట్లు అయింది. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే వెంకటరావు, అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, స్థానిక కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, వందల సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణుడిగా దర్శనమిచ్చిన శ్రీనివాసుడు

**సూర్యాపేట (జనంసాక్షి):** ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం పెరుగు చిలికే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెరుగు చిలికి వెన్నను తీసి స్వామివారికి నివేదించారు. దేవాలయ మండపమును రేపల్లెగా సుందరంగా అలంకరించి ఒక పల్లెటూరు వాతావరణంగా తయారు చేశారు.ఇందులో ఒక ఎడ్ల బండి,ఆవుదూడ, ఉట్లు వేలాడదీసి చూడముచ్చటగా అలంకరించారు.భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.భక్తులందరికీ వెన్న ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, సంకర్షణ ఆచార్యులు శ్రీహరిచార్యులు, ఫణి కుమార్ ఆచార్యులు స్వామివారిని సుందరంగా అలంకరించి భక్తులకు విశేష దర్శనాన్ని కలిగించారు.ఆండాళ్ గోష్ఠి, గోవింద మాల భక్తబృందం పాల్గొని భక్తులకు సేవలు అందించారు.



### ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా

## నియమాలు పాటించాలి

### ఎస్ఐ హనుమాన్ నాయక్

**చిలుకూరు,జనవరి 09(జనంసాక్షి):** మండల కేంద్రములో రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని చిలుకూరు సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకూరు పోలీసు శాఖ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిలుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ (రాఎ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత మరియు ప్రమాదాల నివారణ మార్గాలను వివరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం మరియు డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడటం వంటివి ప్రాణాంతకమని అధికారులు హెచ్చరించారు. వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు సంకేతాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని ఈ సందర్భంగా అధికారులు సూచించారు. రోడ్డు భద్రత అనేది మనందరి సామాజిక బాధ్యత అని, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించి పోలీసులకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, వాహనదారులు మరియు స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### మట్టి నమూనాలపై పాఠశాల విద్యార్థులకు

## అవగాహన కలిగి ఉండాలి

**తుంగతుర్తి జనవరి 9 (జనంసాక్షి)** మట్టి నమూనాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తుంగతుర్తి వ్యవసాయ శాఖ అధికారులు అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ గర్ల్స్ హై స్కూల్ అండ్ కాలేజ్ నందు విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలి అనే దానిమీద అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ నేల ఆరోగ్యాన్ని తెలుసుకొని సరైన పోషకాలను వాడటం ద్వారా దిగుబడి పెంచుకోవడానికి మరియు ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవడానికి సహాయపడుతుంది. అని అన్నారు, ప్రోగ్రాం ద్వారా నేల పరీక్ష చేసి పంటకు అవసరమైన పోషకాలు గురించి రైతులకు సలహాలు ఇస్తారని తద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గి భూసారం పెరిగి రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సంధ్యారాణి మరియు వైస్ ప్రిన్సిపల్ ఆశాజ్యోతి ,వ్యవసాయ విస్తరణ విస్తరణ అధికారులు పి జోష్న , హిమబిందు, సాయి శ్రీజన మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం : మంత్రి పొంగులేటి





**టేకులపల్లి,జనవరి 9(జనంసాక్షి):** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ. 3.17 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇల్లెందు మున్సిపాలిటీకి మహర్దశ పడుతుందని, పట్టణాల సర్వతో ముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా పట్టణం లోని 1, 4, 7, 8, 9, 18, 22, 24 వార్డులలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను శాశ్వతం గా పరిష్కరించేందుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నా మని,ఇల్లెందును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్,ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జిల్లా అధికారులు, స్థానిక అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే

## ఇంకో పార్టీకి భవిష్యత్తు ఉండదు

వ్యక్తులను గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. మధిర పట్టణానికి కాంగ్రెస్ చేయని పని అంటూ లేదు అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్తు, చెరువులను టూరిజం పార్కులుగా తీర్చిదిద్దడం, డిగ్రీ, ఇంటర్, హై స్కూల్ విద్యాసంస్థలకు సొంత భవనాలు, అగ్రికల్చర్ పాలిటెక్నిక్, జనరల్ పాలిటెక్నిక్, ఐటీఐ ని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా మార్చడం, బస్టాండ్, ట్రెజరీ, బ్యాంకులను తీసుకురావడం వంటి గొప్ప పనులు చేసాం ఇవి మున్సిపాలిటీలోని ఓటర్లకు వివరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక మంచి ఇల్లు కట్టాలి అనుకున్నప్పుడు మొదట సిమెంటు, కంకర, ఇటుకలు ఎక్కడపడితే అక్కడ ఉంటాయి చిందరవందరగా కనిపిస్తుంది కానీ ఇల్లు పూర్తయిన తర్వాత అందంగా కనిపిస్తుంది అదే తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి అది పూర్తయితే నగరం సుందరంగా మారుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మట్టిని పూడ్చాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర నగరం మొత్తంగా కొత్త సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా టాయిలెట్లలోని మురుగునీరు బయటకు వెళ్తుంది, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఆ మురుగునీటిని శుద్ధి చేసి బయటకు విడుదల చేస్తారు, వర్షం నీటిని ఏట్లోకి మళ్లించేందుకు ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థ ఉంటుందని వివరించారు. మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు అభివృద్ధి పనులు జరిగితేనే మధిర పట్టణం అభివృద్ధి చెందుతుంది తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని వివరించారు.

## ఎస్ఎల్ కె స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో గల ఎస్ఎల్ కె స్కూల్ నందు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.రకరకాల రంగులతో ముగ్గులను వేశారు.సంక్రాంతి పండుగను ప్రతిబింబించే విధంగా, గ్రామీణ వాతావరణాన్ని తలపించే విధంగా ముగ్గులను వేశారు.అనంతరం పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పేరెంట్స్ కు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, కరస్పాండెంట్ లగిశెట్టి త్యాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






## శీతాకాలం ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశంలో పాల్గొన్న మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటరమణారెడ్డి

**భువనగిరి రూరల్, జనవరి 08(జనంసాక్షి)**

జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1,2,3 ఆధ్వర్యంలో గత ఏడు రోజులుగా నాగిరెడ్డిపల్లి (ఏంబావి) ఎర్రంబెల్లి లలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరాలు నేటితో ముగిసావి ఈ ముగింపు సమావేశానికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట రమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజ సేవ అలవాటు చేసుకోవడానికి ఈ ఏడు రోజుల సేవా కార్యక్రమం ఒక మంచి వారధిగా ఉపయోగపడుతుందని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వాళ్ళ నిజ జీవితంలో కూడా ఎప్పుడు సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ మల్లేశం మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత పచ్చదనం వంటి విషయాలను అవగాహన కల్పించడమే కాకుండా ఇట్టి కార్యక్రమాలు గ్రామస్థాయిలో ప్రజలు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ ముగింపు సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ ఎం మణిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పద్మా రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకటేష్, సుధా కిషోరి,ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.



## అర్ధాంతరంగా నిలిచి పోయిన సమీకృత మార్కెట్ నిర్మాణానికి మోక్షం ఎప్పుడు..?



**చండూరు జనవరి 9 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు మరియు ప్రజల సౌకర్యార్థం కోసం చేపట్టిన సమీకృత మార్కెట్ భవన నిర్మాణం పడకేసింది. పనులు ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తికాకపోవడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.
గత ప్రభుత్వ హయాంలో 2023వ సంవత్సరంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఈ సమీకృత మార్కెట్ భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అయితే పనులు ప్రారంభించిన నాటి గుత్తేదారు కేవలం ఒక అంతస్తు పనులను మాత్రమే పూర్తి చేశారు. ఆ తర్వాత బిల్లులు రాకపోవడంతో పాటు, రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

**విష సర్పాలకు నిలయం**
నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడంతో, ప్రస్తుతం ఆ ప్రాంతమంతా అలుముకున్న పిచ్చి మొక్కలు, కంప చెట్లతో దర్శనమిస్తోంది. భవన ఆవరణ పాడుబడినట్లు తయారై విష సర్పాలకు నిలయంగా మారింది. దీంతో మార్కెట్‌కు వచ్చే రైతులు, చుట్టుపక్కల ప్రజలు ఆ వైపు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. లక్షల రూపాయల ప్రజాధనంతో ప్రారంభించిన ఈ నిర్మాణం ఇలా నిరుపయోగంగా మారడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరు తున్నారు. వ్యవసాయ మార్కెట్‌లో అసంపూర్తిగా ఉన్న ఈ సమీకృత మార్కెట్ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు మరియు రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## స్టేట్ ఫస్ట్ సాధించిన క్రిష్ణవేణి విద్యార్థి శరణ్ తేజ్



**రామన్నపేట, జనవరి 9 (జనంసాక్షి):**
కామారెడ్డిలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ లో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ విద్యార్థి వి.శరణ్ తేజ్ తన అత్యుత్తమ విజ్ఞాన ప్రదర్శన తో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. గ్రీన్ ఎనర్జీ జూనియర్ విభాగంలో శరణ్ తేజ్ చేసిన ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకొని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందిన శరణ్ తేజ్ ను, గైడ్ టీచర్ పి.మురళి ని కామారెడ్డి ఎమ్మెల్యే కె. వెంకట రమణ రెడ్డి తో పాటు పలువురు రాష్ట్ర స్థాయి నేతలు, అధికారులు అభినందించి బహుమతి అందజేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి శరణ్ తేజ్ ను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఎంజేపీ విద్యార్థి

**దేవరకొండ, జనవరి 09(జనం సాక్షి)**
హర్యానా రాష్టంలో సంస్కారం యూనివర్సిటీ 38వ జాతీయ సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంజేపీ విద్యార్థి బి. సాయి తేజ 9వ తరగతి ఎంపికయ్యారని కొల్లిముంతల్ పహడ్ఎంజేపీటీబిసి ప్రిన్సిపల్ ఎం.సాగర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 27 నుండి 29 వరకు మెదక్ జిల్లా తెలంగాణ క్రీడా ప్రాంగణం మనోహరాబాద్, మెదక జిల్లాలో జరిగిన 10వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభని కనుపరచి, జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థికి ఎంజేపీటీబిసి సొసైటీ కార్యదర్శి సైదులు,డిప్యూటీ కార్యదర్శి చక్రవర్తి , రీజినల్ కోఆర్డినేటర్ స్వప్న ,పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సాగర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాఫ్ట్ బాల్ కోచ్ దాసరి పృథ్వి రాజ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ సంజీవయ్య డిప్యూటీ వార్డెన్ ఎల్లప్ప వ్యాయమ ఉపాధ్యాయులు నాగేంద్రబాబు, రమేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొని అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

### బైక్‌ను ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం భర్తకు గాయాలు

చౌటుప్పల్ జనవరి 9(జనం సాక్షి)



కూతురిని చూసి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపురం మండలం లచ్చమ్మగూడెం గ్రామానికి చెందిన దుబ్బాక నాగరాజు (45), భార్య సంతోష (35)తో కలిసి ప్రస్తుతం చౌటుప్పల్‌లో నివసిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం వీరిద్దరూ తమ స్ప్లెండర్ ప్లస్ బైక్ పై కొయ్యలగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న తమ కూతురిని చూసేందుకు వెళ్లారు. కూతురిని పలకరించి తిరిగి చౌటుప్పల్ వస్తుండగా.. మధ్యాహ్నం సమయంలో కొయ్యలగూడెం శివారులోని వినాయకుని గుడి వద్దకు చేరుకోగానే వెనుక నుండి అతివేగంగా వచ్చిన ఒక గుర్తు తెలియని వాహనం వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులిద్దరూ బైక్ పైనుంచి కింద పడిపోయారు. సంతోషకు తీవ్రమైన గాయాలు కావడంతో స్పృహ కోల్పోయింది. నాగరాజుకు ఎడమ మోచేయి, కాలుకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా వారిని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సంతోష బుధవారం రాత్రి మృతి చెందింది. గురువారం బాధితుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్



తుంగతుర్తి జనవరి 9 (జనం సాక్షి)
రోడ్లు భద్రత నియమాలను పాటించినప్పుడు ప్రమాదాలు జరగకుండా ఆస్కారం ఉంటుందని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు, శుక్రవారం తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణ గంజాయి డ్రగ్స్ నిర్మూలన గురించి గ్రామ ప్రజలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు రోడ్డు నియమ పాటించాలి నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న వారిపై చట్ట ప్రకారం శిక్షకు అర్హులు అవుతారు అని మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే సురక్షితంగా ఇళ్లకు చేరుకోవచ్చని 18 ఏళ్ల లోపు వారికి వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, గంజాయి డ్రగ్స్ సేవించి, రాంగ్ రూట్లో రావడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ హెల్మెట్. సీటు బెల్టు వాడాలని రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రతి ఒక్కరు ప్రాణాలు కాపాడుకోవాలని సాంస్కృతిక సారధి కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బిమ్జా నాయక్. సంస్కృతిక సారధి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము. టీం లీడర్ పల్లెల లక్ష్మణ్. సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు. గంట బిక్షపతి. గడ్డం ఉదయ్. మాగి శంకర్. పాక ఉపేందర్. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. కుందమల్ల నాగలక్ష్మి. ములకలపల్లి మల్లమ్మ. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## విద్యార్థులు పోటీతత్వంతో చదవాలి

**నాగారం గ్రామ సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి**

**గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజనం ప్రారంభం**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** విద్యార్థులు పోటీతత్వంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని నాగారం గ్రామ సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో డిబేట్ పీరియడ్ ఉండేదని, డిబేట్ పీరియడ్ పెడితే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మనుమడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కుమారుడు గుంటకండ్ల వేమన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కళాశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య, అధ్యాపకులు వీడీఎస్ ప్రసాద్, వాసు, గురువయ్య, సైదులు, బషీర్, ఉన్నిసా, వెంకట కృష్ణమాచార్యులు, నవీన్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ధ్యేయం

**నూతన వాటర్ ఫిల్టర్ శంకుస్థాపన చేసిన సర్పంచ్ బీమిడి ప్రదీప్ జి**



**చౌటుప్పల్ జనవరి 9(జనంసాక్షి)** గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ పాలకవర్గ ప్రధాన ధ్యేయమని స్వాములవారి లింగోటం గ్రామ సర్పంచ్ బీమిడి ప్రదీప్ జి అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ఫిల్టర్ ను శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. అతి త్వరలోనే వాటర్ ఫిల్టర్ ఇన్స్టలేషన్ పనులను పూర్తి చేసి, ప్రజలకు తాగునీటి సరఫరాను అందుబాటులోకి తెస్తామన్నారు. వాటర్ ఫిల్టర్ వల్ల ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందుతుందన్నారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాతరాజు ధనుంజయ వార్డు సభ్యులు బాతరాజు పద్మ,ఉప్పు వీరేశం, పిట్టల శోభా, పల్చం శంకరయ్య, బాతరాజు లింగస్వామి,చెన్నగొని సుశీల, తూర్పింటి సుజాత, చేగురి లింగస్వామి, రాధారపు సత్తయ్య, గ్రామ పెద్దలు దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్,బోడిగే ఆనంద్ గౌడ్, చెన్నగోని వెంకటేష్,తూర్పింటి యాదయ్య, దేవరకొండ సత్యనారాయణ,బాతరాజు మహేష్,భూపాల్ రెడ్డి, పల్చం శ్రీకాంత్, వనం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**విద్యార్థులకు బహుమతులు అందజేత**



**నాంపల్లి మండలం (జనంసాక్షి):** నాంపల్లి మండలం పెద్దాపురం మోడల్ స్కూల్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శంకర్, ఆంజనేయులు, సంఘం నాయకులు అన్నేపాక అనిల్, నవీన్, విశ్వతేజ్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల మురిపెం.. భోగి మంటల వెలుగులు

**లిటిల్ చాంపియన్స్ స్కూల్‌లో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు**




**గుర్రంపోడు: జనవరి 09 (జనంసాక్షి)** గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ చాంపియన్స్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి భోగి మంటలు వేసి పండుగను ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినులు వేసిన రంగురంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంక్రాంతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మరియు డైరెక్టర్ మాట్లాడుతూ.. సంక్రాంతి అనేది రైతుల పండుగని, పల్లెటూరి సంస్కృతిని నేటి తరానికి తెలియజేయడానికే పాఠశాలలో ఇటువంటి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ కడారి స్వామి, ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, ఇరిగి సుధాకర్, బుషిపాక నరేష్, చంద్రకళ, రమాదేవి, జిని, హసీనా, దివ్య, జ్యోతి, అఖిల, రేణుక, నవీన్ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడానికి**

## టోర్నమెంట్లు దోహదం

**సర్పంచ్ మద్ది మాధవ రెడ్డి**

**గుర్రంపోడు జనవరి 09 (జనంసాక్షి)** గుర్రంపోడు మండలం పరిధిలోని కాచారం గ్రామంలో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ క్రీడా పోటీలకు స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దలు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ మద్ది మాధవ రెడ్డి, ఉపసర్పంచ్ ఎండీ. నజీర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, బ్యాటింగ్ చేసి లాంఛనంగా టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఐకేపీ సెంటర్ నిర్వాహకులు జిల్లా యాదయ్య, సునీత పర్యవేక్షణలో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని, యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు తవిటి నగేశ్, ఆంజనేయులు, చెగూరి కరుణాకర్, ప్రధాన ఆర్గనైజర్ వట్టి కోటి సతీశ్, నిర్వాహకులు శంకర్, కృష్ణ, నాళ్ల నాగయ్య, జోగు వెంకన్న, ఉదయ్, స్థానిక క్రీడాభిమానులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సంస్కృతి పాఠశాలలో సంక్రాంతి శోభ సందేశాల ముగ్గులు

**కొండమల్లేపల్లి, జనవరి 9 (జనంసాక్షి):** తెలుగు ప్రజల ప్రత్యేక పండుగ సంక్రాంతి ముగ్గులు సందేశాత్మక రంగవల్లులు అందరినీ ఆలోచింపజేశాయి. పట్టణ కేంద్రంలో నల్గొండ రోడ్ లో గల సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం కరస్పాండెంట్ కట్టా శిరీష రెడ్డి, ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డిల అధ్యక్షతన సంక్రాతి ముగ్గుల పోటీల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ కట్టా వెంకట్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గొన్నారు. అనంతరం సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు విద్యార్థుల తల్లులు టీచర్స్ కలిసి రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాతి పండుగ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కొత్త సంవత్సరం తొలి నెలలో వచ్చే మొదటి పండగ సంక్రాంతి కావడంతో దీనికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులు పండగ ప్రాముఖ్యతను వివిధ కళారూపాల ద్వారా ప్రదర్శించారని ముఖ్యంగా తెలుగువారి లోగిళ్ళ ముందు అందమైన రంగవల్లులతో అలంకరిస్తారు. సంక్రాంతి ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్రకు నేరేడుచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**నేరేడుచర్ల (జనంసాక్షి):** పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల విద్యార్థిని విద్యార్థులు"ప్రత్యక్ష అధ్యయన సందర్శన''లో భాగంగా వికారాబాద్ అనంతగిరి కొండలు,మూసీనది జన్మస్థలం, హైదరాబాదు నందు చార్మినార్, గోల్కొండ కోట,నెహ్రూ జూలాజికల్ పార్క్ గండిపేట దుర్గంపేట చెరువులు కేబుల్ బ్రిడ్జి,ఐటీ కంపెనీ ప్రాంతాలను రెండు రోజులలో సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ "ప్రత్యక్ష అధ్యయన సందర్శనలు"విద్యార్థుల విద్య,సర్వతో ముఖాభివృద్ధికి ఎంతో తోడ్పడుతాయని పిఎంశ్రీ ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఒక చక్కని అవకాశం "ఎక్స్పోజర్ విసిట్" అని విద్యార్థులు సద్వినియోగపరుచుకొని ఉన్నతస్థితికి చేరుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్, ఎం.జానకిరాములు, వై.జానయ్య, ఎం మాధవి, ఎం. యాదగిరి, ఎస్డి అఫ్రాన్, తాటికొండ రామ్మూర్తి, కట్ట శ్రీనివాస్ రెడ్డి, ఎం వినోద్ కుమార్, లాల్ సాహెబ్, సరస్వతి, వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెంట్ ధరించండి సురక్షితంగా ప్రయాణించండి

## సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్






**కొండమల్లేపల్లి, జనవరి 9 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి సర్కిల్ తోపాటు పరిసర ప్రాంత గ్రామాలలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం జాతీయ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా నో హెల్మెట్ నో పెట్రోల్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామని ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించి ప్రాణ రక్షణ పొందాలని సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ సూచించారు. హెల్మెంట్ వాడకంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా పోలీసులు ప్రజాప్రతినిధులు ప్రజలు యువకులతో కలిసి కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా, నల్గొండ రోడ్, సాగర్ రోడ్, దేవరకొండ రోడ్ నాలుగు ప్రధాన రహదారుల వెంట నో హెల్మెంట్ నో పెట్రోల్ పై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని లేని పక్షంలో పెట్రోల్ బంకులో పెట్రోల్ కూడా పట్టరని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. ముఖ్యంగా హెల్మెంట్లు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ప్రమాదాలలో అధిక శాతం మంది తలకు గాయాలు కావడంతోనే మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రతి వాహనదారులు సీటు బెల్ట్, డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెంట్, అర్సీ బుక్కు, ఇన్సూరెన్స్ పేపర్స్ ఖచ్చితంగా వాడాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే శిక్షలు తప్పవన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. ఈ క్రమంలోనే ప్రతి వాహనదారులు హెల్మెంట్ వినియోగించాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వ్యాపార సంఘాల సంఘాల నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ జిల్లా నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మకమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మల శ్రీనివాస్, కడపర్తి శ్రీనివాస్ నాయుడు, రాష్ట్ర నాయకులు, భూపతి శ్రీనివాస్, కల్లూరి నాగయ్య, ఏనుగుతల రమేష్, జిల్లా నాయకులు బచ్చుపల్లి శంకరరావు, ముంత శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు సోమగాని రమేష్, హరికృష్ణ ,సుధీర్ ఉదయ్ కుమార్, సుభాష్ చంద్రబోస్,కాసర్ల వెంకన్న, సైదులు, రామనరసయ్య, మదనమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహిళా సావిత్రిబాయి పూలే

**❍మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**

**❍ఘనంగా సావిత్రిబాయి పూలే అవార్డ్స్ 2026 ప్రధానోత్సవ కార్యక్రమం**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** దేశం గర్వించదగ్గ మహిళా సావిత్రిబాయి పూలే అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి పంక్షన్ హాల్ లో తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన సావిత్రిబాయి పూలే అవార్డ్స్ 2026 ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి మాట్లాడారు. విద్య లేకనే విదేశీయులు మన దేశాన్ని వందల ఏండ్లు పాలించారని అన్నారు. అటువంటి సమయంలో విద్యావంతులకై కృషి చేసిన మొదటి మహిళా సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రి బాయి పూలే ఆశయాల సాధనలో అంతా భాగస్వామ్యలు కావాలని అన్నారు. వచ్చే జయంతి నాటికి సొంత డబ్బులతో సూర్యాపేటలో సావిత్రి బాయి పూలే విగ్రహం ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాయకులు చలమల్ల నర్సింహ,మమత, సైదులు గౌడ్, నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ




**చిలుకూరు,జనవరి 09(జనంసాక్షి):** మండల కేంద్రంలో ఎస్టీయూ క్యాలెండర్ను జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగయ్య, నరసింహా రావు సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పెండింగ్లో ఉన్న ఆర్ డి ఏ లలో కనీసం మూడు డిఏలు వెంటనే మంజూరు చేయాలని రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే జమ చేయాలని సరెండర్ లీవులు జిపిఎఫ్ బిల్లులు టీఎస్జిఎల్ఐ మొదలగు బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండు ఆదినారాయణ, అంకిరెడ్డి, కందిబండ రామారావు, కైలాసం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.








## విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక పోటీలలో రాణించాలి

### అంగడిపేట గ్రామ సర్పంచ్ రమావత్ చిరంజీవి

**పి.ఏ.పల్లి,జనవరి 09(జనంసాక్షి)** అంగడిపేట స్టేజీలో మండల ప్రాథమిక పాఠశాల యందు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగడిపేట గ్రామ సర్పంచ్ రమావత్ చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి ముగ్గులు వేసిన విద్యార్థులను ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక పోటీలు,క్రీడలలో కూడా రాణించి ఉపాధ్యాయులకు,పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. విద్యకు ఉన్న విలువ దేనికి లేదని విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్నా కూడా తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్,వార్డు సభ్యులను లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ కుమార్,నాయకులు వీరమల్ల పరమేశ,మద్దిమడుగు నెల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి: హెచ్ఎం శైలజ

**హాలియా జనంసాక్షి :** విద్యార్థులు మన సాంస్కృతి, సంప్రదాయా లపై అవగాహనతో ఉండాలని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నాబత్తుల శైలజ అన్నారు. శుక్రవారం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంప్రదాయాలైన ముగ్గులు వేయడం, పొంగల్ వండడం, భోగిమంటలు వేయడం, పతంగులు ఎగరవేయడం నిర్వహించి విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించారు. పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ చారి, రవీంద్రాచారి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సంధ్య, ఉమారెడ్డి, వినోద, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యాభారతి హైస్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్యాపేట (జనంసాక్షి):** మన సంస్కృతి సాంప్రదాయాలకు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విద్యా భారతి హైస్కూల్ కరస్పాండెంట్ నంద్యాల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ నంద్యాల స్వాతి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులకు ముగ్గుల పోటీలు, భోగి మంటలు కార్యక్రమాలను నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిచేలా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. మన పండుగలు, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### సి ఎస్ ఎన్ అర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక బృందంతో

# సమావేశం ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా స్పెషల్ అబ్జర్వర్ భీమ్ సింగ్

**భువనగిరి, జనవరి 09(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా సి ఎస్ ఎన్ అర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా స్పెషల్ అబ్జర్వర్ భీమ్ సింగ్ అధ్యాపక బృందంతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు అందించడం జరిగింది. భీమ్ సింగ్ మాట్లాడుతూ బిఐ ఇ కమిషనర్ సూచనల ప్రకారం సంక్రాంతి పండగ సెలవులలో కూడా జూమ్ మీటింగ్స్ ద్వారా విద్యార్థులకు నిరంతరం ప్రోత్సాహం అందించాలని, రాబోయే ప్రాక్టికల్ మరియు థియరీ ఎగ్జామ్స్ లలో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ కే. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల పట్ల విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ,గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికై ఈ సంవత్సరం చేపట్టిన కార్యక్రమాలను సవివరంగా పేర్కొనడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అడ్మిషన్ల సంఖ్యను పెంచడం జరిగింది. రాబోయే విద్యా సంవత్సరం (2026-27) లో కూడా కళాశాల విద్యార్థిని విద్యార్థుల సంఖ్య పెంచడానికి భువనగిరి ఏరియాలో ఉన్న అన్ని జెడ్‌సిహెచ్ మరియు ప్రైవేట్ స్కూల్స్ కాంపెయినింగ్ అధ్యాపక బృందం సహాయంతో నిర్వహించాము. విద్యార్థుల యొక్క హాజరు శాతం పెంచడానికి కమిషనర్ ప్రవేశపెట్టిన ఏఫ్ఆర్ఎస్ సహాయంతో నిరంతరం విద్యార్థుల యొక్క అటెండన్స్ పర్సెంటేజ్ పెరిగింది.ఆంటీ డ్రగ్ ప్రోగ్రామ్స్ మరియు హెల్ప్ కార్యక్రమాలను నిరంతరంగా చేపడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా చేపట్టవలసిన చర్యలు, కళాశాలకు రవాణా చేసే సమయంలో తీసుకోవలసిన రోడ్ సేఫ్టీ (భద్రత) అంశాలను ప్రతిరోజు ప్రత్యేకంగా తెలియజేస్తున్నాము. బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తెలంగాణ కమిషనర్ ఆదేశానుసారం ఈ సంవత్సరంలో రెండుసార్లు పేరెంట్, టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేశాము. అలాగే జనవరి 20 రోజున మరొక మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాము. విద్యార్థులకు కో కర్రీక్యూలర్ ఆక్టివిటీస్ పెంచడంలో భాగంగా కళాశాల పీడీ సహకారంతో ఎస్‌జీఎఫ్ యు/19 విభాగంలో కళాశాలలో వాలీబాల్, ఫుట్బాల్, కబడ్డీ, స్కాటింగ్ విభాగాలలో డిస్ట్రిక్ట్ లెవెల్ గేమ్స్ ను స్విమ్మింగ్ విభాగంలో స్టేట్ లెవెల్ గేమ్స్ నిర్వహించి, ఈ క్రీడలలో మా కళాశాల విద్యార్థులు పాల్గొనే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నాము. ఈ క్రీడా విభాగంలో మా కళాశాల విద్యార్థులు బహుమతులు కూడా సాధించడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో యూత్ ఫెస్టివల్స్ లో మరియు జాతీయ పర్యాటక దినోత్సవం లో భాగంగా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో మా కళాశాల విద్యార్థులు పాల్గొనే విధంగా ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న మా విద్యార్థులు బహుమతులు సాధించడం జరిగింది.
తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశానుసారంటీజీ ఇ ఏ పి సి ఇ టీ స్పెషల్ క్లాస్సేస్, ఫిజిక్స్,వల లనల మరియు సిఎల్ ఏటీ వంటి జాతీయ , రాష్ట్రస్థాయి పరీక్షలకు ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నాము.



కమిషనర్ మంజూరు చేసిన ఇంటరక్టివ్ డిజిటల్ ప్యానెల్స్ (4) మరియు ఐఎస్‌పిఎస్ లను విద్యార్థుల ఉపయోగనీ సన్నద్ధం చేస్తున్నాము. కళాశాలకు ఈ విద్యా సంవత్సరంలో 18.5 లక్షల నిధులను సమకూర్చగా ఈ నిధులను కళాశాలలో ఏర్పాటుచేసిన అమ్మ ఆదర్శ కళాశాల కమిటీ ద్వారా(సిఎఫ్ ఎం) కళాశాలకు మరమ్మతు లు చేయించడం జరుగుతుంది ఇందులో 25% పని పూర్తయింది. మిగిలిన75% పని చేయించ వలసి ఉన్నది. కమిషనర్ గారు ఫిబ్రవరిలో జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిమిత్తం 50000.00 రూపాయలను మంజూరు చేశారు. ఈ నిధులను ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహణకు ఉపయోగిస్తాము. నవంబర్ నుండి ప్రతిరోజు ఉదయం8.30 బినీ 9.30 వరకు సాయంత్రం 4.00 బినీ 5.00 వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నాము. కళాశాలకు సరిగా హాజరుకాని విద్యార్థులకు ప్రత్యేక చొరవతో విద్యను అభ్యసింపజేయడం జరుగుతుంది. అవేరేజ్ స్టూడెంట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ గారి ఆదేశానుసారం 90 రోజుల యాక్షన్ ప్లాన్ ను సబ్జెక్టుల వారిగా తయారు చేసి వాటిని అమలు చేస్తున్నాము.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆధునిక భారతదేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి

భువనగిరి, జనవరి 09(జనం సాక్షి)
భువనగిరి పట్టణంలోని స్థానిక మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత దేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ బర్రె జహంగీర్,జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవైస్ చిస్తీ,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ షేక్ హమీద్ పాష, మాజీ కౌన్సిలర్ అజీమ్ ఉద్దీన్, బీసీ సంఘం నాయకులు కొత్త నర్సింహా స్వామి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, పాల్గొని వారు మాట్లాడుతూ భారతదేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ దేశంలో మహిళల విద్య అభ్యున్నతికి మహిళలలో విద్యను ప్రోత్సహించడానికి సావిత్రిబాయి పూలే తో కలిసి పని చేశారన్నారు. సమాజంలో అసమానతలను తొలగించడానికి విద్య ప్రధాన ఆయుధమని విద్యతోనే అన్ని సాధించవచ్చని ఆనాటి కాలంలో మహిళలను విద్య పరంగా దూరం చేస్తున్న అసంఘటిత శక్తులతో పోరాటాలు చేసిన ఘనత ఫాతిమా షేక్ మరియు సావిత్రిబాయి పూలేకి దక్కిందని వారు సందర్భంగా అన్నారు. మహిళలలో విద్యాభివృద్ధికి



సేవలు అందించిన ఫాతిమా షేక్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి వచ్చేతరాలకు ఫాతిమా షేక్ మార్గదర్శకంగా ఉండేవిధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అతిపెద్ద లౌకిక ప్రజాస్వామ్య గల మన దేశంలో కొందరు సనాతన ధర్మ ముసుగులో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నాలు చేసి దేశం లో గందరగోళం సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు అలాంటి ప్రయత్నాలను ఆపడానికి లౌకికవాదులు ప్రజాస్వామ్యవాదులు పార్టీలకు అతీతంగా మతాలకతీతంగా కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భాస్కర్ నాయక్,సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఏశాల అశోక్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఇమ్రాన్, మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్, అంబేద్కర్ సంఘం బర్రె సుదర్శన్, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు మహేందర్, డిటిఎఫ్ సత్యం సార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, బాబురావు ఎల్ హెచ్ పి ఎస్ రాజేష్ నాయక్,జర్నలిస్ట్ ఇంతియాజ్,సామాజిక కార్యకర్త కోడారి వెంకటేష్, ఇక్బాల్ చౌదరి,ఎండి కాజం,ఎండి మజర్ బబ్లు, రఫీయుద్దీన్ గోరీ, ముజీబ్, ఇస్మాయిల్,నయిమోద్దీన్, బైరపాక సిరిల్, ఎండి రషీద్, ఎరుకల సంఘం కూతాడి సురేష్, గ్యాస్ చిన్న,తదితరులు పాలుగొన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలి

**తుంగతుర్తి జనవరి 9 (జనంసాక్షి)**
విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవా లని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ పీ, మల్లయ్య అన్నారు శుక్రవారం పాఠశాలలో సంక్రాంతి సంబరాలువిద్యార్థులతో కలిసి వైభవంగా నిర్వహించారు, ఈ వేరకు విద్యార్థులు, భోగి మంటలుతో పాటు ముగ్గులపోటిలు నిర్వహించారు, పాఠశాల లో పండుగ వాతావరణం నెలకొంది, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గోపాల్, సురేష్, రామ చంద్రూ, రమేష్,ఈరోజీ,అనిత సునీత, సరిత,ఉమా, రాధ,స్వప్న, తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# శబరి యాత్రకు బయలుదేరిన స్వాములు



**రామన్నపేట జనవరి 9 జనంసాక్షి**
మండలంలోని ఇస్కిల్ల గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరారు. 41 రోజుల దీక్షల అనంతరం శుక్రవారం గణేష్ గురు స్వామి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకొని అయ్యప్ప నామస్మరణం చేస్తూ పూజలు నిర్వహించారు. బంధుమిత్రులతో గుడి ప్రాంగణమంతా కిటకిటలాడింది. ఈ సందర్భంగా మాల ధారణ చేసిన అయ్యప్ప స్వాములు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వచ్చిన స్థానికులకు, బంధుమిత్రులకు వడ్డించారు. గ్రామస్తులందరూ ఆయు ఆరోగ్యాలుగా ఉండాలని ప్రార్థన చేసి శబరిమల యాత్రకు బయలుదేరారు. కార్యక్రమంలో శ్రీను గురు స్వామి, నవీన్ గురుస్వామి, సైదులు గురుస్వామి, యాదగిరి, రవి, విజయ్ కుమార్ మల్లేష్, సాయికుమార్, మహేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**హాలియ జనంసాక్షి జనవరి 09**
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం హాలియాలోని శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనటువంటి సంక్రాంతి పండుగను జరుపుకోవడం హర్షినీయమన్నారు. గ్రామీణ వాతావరణాన్ని ఉట్టిపడేలా విద్యాసంస్థల్లో పండుగలు జరపడం ద్వారా విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై మరింత గౌరవం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లను వాయనం గా పోసి ఆశీర్వదించారు. అనంతరం భోగి మంటలను వేసి విద్యార్థులు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం యడవల్లి సుజిత కోఆర్డినేటర్ ఎమ్మెన్నార్ పాఠశాల ఇంచార్జ్ యాస్మిన్ ఏవో నరేందర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## లోటస్ ఐఐటి నీట్ ఫౌండేషన్ పాఠశాలలో
# ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

**కోదాడ టౌన్ జనవరి 9 (జనంసాక్షి)**

స్థానిక లోటస్ ఐఐటి నీట్ ఫౌండేషన్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మహిళా మణులకు ముగ్గుల పోటీలు, నిర్వహించారు.వందల సంఖ్యలో మహిళా మణులు ఈ ముగ్గుల పోటీలకు హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రివేణి, రేస్,వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్. బాణాల వసంత వెంకటరెడ్డి, హాజరయ్యి ముగ్గుల పోటీలు ప్రారంభించారు.పోటీలలో గెలుపొందిన మహిళా మణులకు, మరియు పాల్గొన్న మహిళలందరికీ ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నందకిషోర్,సింధు,



పాఠశాల ప్రిన్సిపల్ డి సైదులు యాదవ్,కరస్పాండెంట్ రామారావు, డైరెక్టర్స్ కే చంద్రశేఖర్,తుమ్మల అంజయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పిల్లలు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**

యువత స్వశక్తితో ఎదిగి ఆర్థికంగా నిలవాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి చౌరస్తా వద్ద మామ 90 కిచెన్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్, కుమ్మరికుంట్ల వేణు, కొండపల్లి దిలీప్ రెడ్డి, జహీర్,వెంకన్న గౌడ్, మల్లేష్, నిఖిల్ నాయుడు, ఉపేందర్ రెడ్డి, టైసన్ శ్రీను, నిర్వాహకులు ఉయ్యాల ప్రభుకుమార్, శ్రీకాంత్, ఎల్గూరి యాదగిరి, ఎల్గూరి బాలు, వెంకన్న, కిరణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో
# విద్యార్థులకు ముగ్గుల పోటీలు

**నేరేడుచర్ల (జనంసాక్షి)**

ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేయాలని నేరేడుచర్ల మున్సిపల్ మాజీ వైస్ చైర్పర్సన్ అలక సరిత సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినిలకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాల న్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు చేస్తూ అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి ఉపాధ్యాయులు జానకి రాములు, యాకూబ్, నాగ ప్రసాద్, జనార్దన్ ,ఆదినారాయణ, వీరాంజనేయులు, నగేష్, శ్రీనివాస్ రెడ్డి ,సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా
## అమ్మితే కఠిన చర్యలు : ఎస్ఐ రవీందర్

**నేరేడుచర్ల,జనవరి 09(జనంసాక్షి) :**

పట్టణంలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా దారాలు,విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రవీందర్ హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని,పలు దుకాణాలను ఎస్ఐ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణ యజమాను లతో మాట్లాడి, ప్రభుత్వం చైనా మాంజా దారంను పూర్తిగా నిషేధించిందని తెలిపారు.గతంలో పతంగులు ఎగురవేసే సమయంలో మాంజా దారం వాడటం వల్ల అనేక మంది ప్రజలు,పక్షులు,వాహనదారులు తీవ్రంగా గాయపడిన సంఘటనలు చోటు చేసుకున్నాయని,కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారని గుర్తు చేశారు.అందువల్ల పట్టణంలో ఎలాంటి దుకాణా ల్లోనూ చైనా మాంజా దారం అమ్మకాలు జరగకుండా యజమానులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు.అలాగే పట్టణంలోని యువకులు, పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో చైనా మాంజా దారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదని,పండుగను ప్రశాంతంగా, సుఖ సంతోషాల మధ్య భద్రంగా జరుపుకోవాలని సూచించారు.

## కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**కోదాడ, జనవరి 9,( జనంసాక్షి):**

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. శుక్రవారంహైదరాబాద్ లోని ప్రముఖ రిక్రూటింగ్ మరియు స్టాఫ్ఫింగ్ కంపెనీఐన ఫ్యూచర్ ఫోకస్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగినది.ఫ్యూచర్ ఫోకస్ కంపెనీ ఎండి ఎండి సయ్యద్ హీన ఆధ్వర్యంలో రిటన్ టెస్ట్, జాం పద్ధతి లో నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లలో కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి నులు 16 మంది ఎంపిక అయ్యారు.ఎంపిక అయిన వారికి విద్యార్థి నులకు వార్షిక వేతనం 4,80,000 ఉంటుందని, కంపెనీ మానవ వనరుల అధికారులు వైష్ణవి, అనూష తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు,టీపీవో పుష్ప లత, అధ్యాపకులు అభినందించారు.

## మూగజీవాలకు నట్టల నివారణ మందులను
# సకాలంలో వేయించాలి
## పెద్దగుమ్మడం గ్రామ సర్పంచ్ బొమ్ము వెంకటేష్

**పి.ఏ.పల్లి,జనవరి 9 (జనంసాక్షి)**

పెద్దగుమ్మడం గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్ద గుమ్మడం గ్రామ సర్పంచ్ బొమ్ము వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాలను కలిగిన ప్రతి ఒక్కరు సకాలంలో నట్టల నివారణ మందులను మూగ జీవాలకు వేయాలని ఆయన కోరారు.దీని వలన మూగజీవాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నారు.మూగజీవాలకు భవిష్యత్తులో ఎలాంటి రోగాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాఖ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక యంత్రాల ద్వారా
# రైతుకు సమయం..శ్రమ ఆదా
## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను

**తుంగతుర్తి జనవరి 9,(జనం సాక్షి)**

వ్యవసాయంలో సాంకేతిక జోడించి నట్లయితే సాగు సులువు అవుతుందని, రైతుకు సమయం శ్రమ ఎంతో ఆదావుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను అన్నారు.మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో రైతులకు ఎంతో ఉపయోగపడే మొక్కజొన్నలు పట్టే యంత్రాన్ని శుక్రవారం రైతులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీను మాట్లాడుతూ... ఈ యంత్రం ద్వారా మొక్క జొన్నలు వేగంగా, సమర్థవంతంగా పట్టే అవకాశం ఉండటంతో రైతులకు సమయం, శ్రమ రెండూ ఆదా అవుతాయన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేస్తూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఈ యంత్రం దోహద పడుతుందని ఆయన పేర్కొన్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ... పంట పొలాల్లో మొక్క జొన్నలు చేతితో పట్టే కష్టాన్ని తొలగిస్తూ ఈ యంత్రం రైతులకు ఎంతో ఉపయుక్తంగా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కన్నెబోయిన కళ్యాణ్, రైతులు గుండ్ల వెంకన్న, గునిగంటి యాదగిరి, తాళ్లపల్లి మల్లయ్య, గుండగాని రమేష్, గునిగంటి వెంకన్న, గుండగాని కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**సంస్థాన్ నారాయణ పురం. జనవరి 9. (జనంసాక్షి):**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు కడారి మహేష్ 40,000, బచ్చినగోని సుధీర్ కుమార్ 26,000, బద్దం రాజు 24,000, చిలువేరు శంకర్60,000, గవ్వల పరమేష్ 60,000, మేకల శంకరయ్య 12,500, పల్లె మారయ్య 21500 లకు చెక్కులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముందుగుల బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, ఎండి యూసఫ్ ఖాన్, ఉప్పరగొని యాదయ్య, భూపని బలరాం, పున్నని యాదగిరి, గునిగంటి రాజు గౌడ్, సాదిక్, నిజాముద్దీన్, ఉప్పల లలిత, గుండె అండాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

## అంధులకు అండగా మేము ఉంటాం : జిల్లా సంక్షేమ అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత

**ఖమ్మం , జనవరి 09 (జనంసాక్షి)**
ఖమ్మం 23వ డివిజన్ పార్కు నందు జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ వేల్పుల విజేత ఆధ్వర్యంలో 217 వ లూయిస్ బ్రెయిలీ జన్మ దినోత్సవము కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో అన్ని శాఖలకు సంబంధించిన ఖాళీలు సేకరించి అంధులకు కేటాయించిన బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, గత రెండు సంవత్సరాల నుండి అంధులకు ల్యాప్ టాప్ లు మంజూరు కావడం లేదని వాటిని ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే జిల్లాకు తెప్పించి పంపిణీ చేస్తామని మరియు అంధ విద్యార్థుల కోసం ఖమ్మంలో అంధుల పాఠశాల త్వరలోనే జిల్లా మంత్రి ప్రత్యేక చొరవతో, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమమునకు 23వ డివిజన్ కార్పొరేటర్ మక్బూల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎక్కడా లేని లూయిస్ బ్రెయిలీ విగ్రహము తన డివిజన్లో ఉండటము తనకు గొప్ప వరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి అంధ విద్యార్థులకు జిప్ ఫైల్ ప్యాడ్స్ అందుల చేతి కర్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి దండలు వేసి ఘనంగా సత్కరించినారు. దాదాపు (50) మంది అందులు పాల్గొన్నారు... వారికి భోజన సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమం లో వీరభద్రమ్మ, అర్చన్ సిడిపిఓ ,జిల్లా అంధుల ప్రెసిడెంట్ వీరబాబు, కార్యదర్శి ధర్మసాయి, అంధ ఉద్యోగుల జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసు, సంక్షేమ కార్యాలయ సిబ్బంది బిందు ప్రసాద్, వేణుగోపాల్, చారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా గోపాల్ రెడ్డి



**రామన్నపేట, జనవరి 9 (జనంసాక్షి):**
రామన్నపేట మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా నీర్నెముల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని గరిక ఫంక్షన్ హాల్ లో మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు సమావేశమయ్యారు. సర్పంచుల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందిమల్ల గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెలగపూరి జనని, కోళ్ళ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గంగాదేవి స్వామి, కార్యదర్శులుగా బద్దం యాదమ్మ, బంటిక శ్రీను, చిల్ల మధురవేణి, నారపాక మాధవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమం లో రామన్నపేట మండలంలోని పలువురు గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు. రామన్నపేట సర్పంచ్ గరిక సత్య నారాయణ, కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి, శోభనాద్రిపురం సర్పంచ్ కంచి మధుసూదన్, జనంపెల్లి సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి, ఇస్కిల్ల సర్పంచ్ పైళ్ల చందన వెంకటరెడ్డి, బాచుప్పల మాధవి భూపాల్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ గౌడ్, పూస బాలకృష్ణ, సంద్యాల బిక్షం రెడ్డి, గుత్త నర్సిరెడ్డి, ఎండి జమీరుద్దీన్, బొడ్డు సురేందర్ రావు, ఎర్ర శేఖర్, ఆవుల నరసింహ, నోముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# త్రినిటీ విద్యాసంస్థల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు

**చౌటుప్పల్ జనవరి 9(జనంసాక్షి)**
పట్టణ కేంద్రంలోని త్రినిటీ హై స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం సంక్రాంతి పండుగ విశిష్టతను చాటిచెప్పేలా సంక్రాంతి సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకలను విద్యాసంస్థల చైర్మన్ కే.వి.బి. కృష్ణారావు , ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల భోగిమంటలను వెలిగించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక హరిదాసుల కీర్తనలు, గొబ్బెమ్మలు, ముగ్గులు, బొమ్మల కొలువు, గోదాదేవి కళ్యాణం, అష్టలక్ష్ముల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పంట పొలాల ప్రదర్శనలో భాగంగా పొలం దున్నడం, నాట్లు వేయడం, కలుపు తీయడం, ధాన్యం కోత, నూర్పిడి, తూర్పార పట్టడం, రోకళ్లతో దంచి ధాన్యం వేరు చేయడం వంటి రైతు జీవన ఘట్టాలను విద్యార్థులు ఎంతో సహజంగా ప్రదర్శించి పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు ఫల, ధాన్య, పుష్పాలతో భోగి పండ్లు పోసి పెద్దలు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చైర్మన్ కే.వి.బి. కృష్ణారావు మాట్లాడుతూ కష్టపడి పనిచేయడం, తోటివారితో పంచుకోవడం అనే విలువలను పిల్లలు సంక్రాంతి పండుగ ద్వారా నేర్చుకోవాలన్నారు. నేటి తరానికి మన భారతీయ సంస్కృతి, పండుగల విశిష్టతను తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివరాణి, మాలిక్, శ్రీవాణి, శ్రీదేవి, స్వప్న, నీరజ, మంజుల, జ్యోతి, కొండమ్మ, లక్ష్మీప్రియ, ప్రీతి, లోవకుమారి, అంజలి, సుమలత, చందన, స్వరూప, భార్గవిల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# సులానగర్ ఉప సర్పంచ్ చెన్నయ్యను అభినందించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే

**టేకులపల్లి,జనవరి 9(జనంసాక్షి):**
ఇల్లందు నియోజకవర్గంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి మండలం సులానగర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా మాజీ టేకులపల్లి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ.శే ఉండేటి ప్రసాద్ కుమారుడు ఉండేటి చెన్నయ్య కీలకంగా విజయం సాధించడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కనకయ్య లు ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. తనను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కనకయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరితోపాటు సులానగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ఉప సర్పంచ్ గా అవకాశం కల్పించిన వార్డు సభ్యులకు, గ్రామపంచాయతీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పేకాట స్థావరంపై మర్రిగూడ పోలీసుల దాడి

## నలుగురి అరెస్టు, 14,880 నగదు , 4 సెల్ ఫోన్లు స్వాధీనం




**మర్రిగూడ, జనవరి 9 (జనంసాక్షి)**
పేకాట స్థావరంపై మర్రిగూడ పోలీసుల దాడి. మర్రిగూడ మండలం లోని కుదభక్షాపల్లి గ్రామ శివారులో శుక్రవారం బెట్టింగ్ పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ లు దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న కుదభక్షాపల్లి గ్రామస్తులు అయిన శిరబోయిన మహేందర్, పాశం మహేందర్ రెడ్డి, కోట్ల మధుకర్ మరియు కరింగు నర్సింహా లను అరెస్టు చేసి కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రూపాయలు 14,880/ మరియు 4 సెల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు. మర్రిగూడ మండలం లో జూదపారుల ఆటకట్టిస్తున్న మర్రిగూడ ఎస్సై మునగాల కృష్ణారెడ్డిని మర్రిగూడ ప్రజలు అభినందిస్తున్నారు.

# మహా రుద్ర యాగానికి ఎల్‌బినగర్ ఎమ్మెల్యేకి ఆహ్వానం..

## శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం తరుపున ఆహ్వానించిన ఏదుదొడ్ల రవన్న



**నాంపల్లి మండలం (జనంసాక్షి)**
ఈ రోజు నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఏదుదొడ్ల రవీందర్ రెడ్డి గారు చండీ యాగ ఆహ్వాన పత్రికను ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారికి ఆహ్వాన పత్రికను అందచేసి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని రాగన్న గూడా లో శ్రీ శ్రీ రేణుక రాజ రాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతి మెల్లూరు నవీన్ శర్మ గారి సమక్షంలో జనవరి 28 తారీకు నుండి ఫిబ్రవరి 1 వ తారీకు వరకు జరుగు మహా రుద్ర సహిత సహస్ర చండీ మహా యాగానికి నాంపల్లి మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏదుదొడ్ల రవీందర్ రెడ్డి గారు ,ఎల్ బి నగర్. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారిని కలిసి చండీ యాగానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం జరుగుతున్న ఈ మహా యాగానికి అందరూ హాజరై అమ్మ వారి కృపకి పాత్రులు కావాలి అన్నారు అలాగే ఇంత మంచి సంకల్పంతో ,ఎంతో వ్యయ ప్రయాసలతో కోరి, ఇంత పెద్ద యాగాన్ని నిర్వహిస్తున్న మెల్లూరి నవీన్ శర్మ గారికి ,యాగ సభ్యులకి, యాగానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నాను అన్నారు. వీరితో పాటు హస్తినాపురం బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు సత్యం చారి ,యన్నం మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

# వాసవి క్లబ్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్

## సేవా కార్యక్రమాలకు స్పష్టమైన దిశానిర్దేశం



భద్రాచలం జనవరి 09 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం వాసవి క్లబ్ తొలి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ హాజరయ్యి సేవా కార్యక్రమాలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. భద్రాచలం శ్రీ వాసవి మాత దేవాలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన తొలి కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. వాసవి క్లబ్ భద్రాచలం భవిష్యత్ సేవా కార్యక్రమాలకు బలమైన పునాదిగా ఈ సమావేశం నిలిచింది. భక్తి, సేవ, ఐక్యత అనే నినాదాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం సభ్యుల నుంచి విశేష స్పందన పొందింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా వి?106 ఏ (2026) జిల్లా గవర్నర్ వీఎన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ చారుగుళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. జిల్లా గవర్నర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ స్థాపన లక్ష్యాలు, సేవా దృక్పథం, సామాజిక బాధ్యతలు, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం వంటి అంశాలపై క్లబ్ నిర్వహించాల్సిన కార్యక్రమాలను సవివరంగా వివరించారు. ప్రత్యేకంగా వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోశాధికారులకు క్లబ్‌ను సమర్థవంతంగా నడిపించాల్సిన విధానం, సభ్యుల మధ్య ఐక్యతను ఎలా పెంపొందించాలి, సేవా కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలంటే తీసుకోవాల్సిన చర్యలపై విలువైన సూచనలు అందించారు. ప్రతి సభ్యుడు సేవాభావంతో పనిచేస్తూ, క్రమశిక్షణను పాటిస్తే వాసవి క్లబ్ భద్రాచలం జిల్లా స్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా వి?106 ఏ (2026) క్యాబినెట్ కార్యదర్శి పరిపాలన చింతల వినోద్ కుమార్, రీజియన్ చైర్మన్ బందారు కృష్ణయ్య, జాయింట్ సెక్రటరీ చారుగుండ్ల రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ జిల్లా స్థాయి నాయకత్వం నుండి వాసవి క్లబ్ భద్రాచలంకు సంపూర్ణ సహకారం అందుతుందని భరోసా ఇచ్చారు. క్లబ్ చేపట్టే ప్రతి సేవా కార్యక్రమం ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి పెనుగొండ సంతోష్ కుమార్, మాజీ అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు, బచ్చు సాగర్, సముద్రాల అనిల్ కుమార్, తెనాలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల రామయ్యకు ఘనంగా 'రాపత్తు ఉత్సవం'

భద్రాచలం జనవరి 09 (జనంసాక్షి)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో నేడు రామయ్యకు దసరా మండపంలో అట్టహాసంగా రాపత్తు ఉత్సవం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం గం.3.00లకు ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి కూడలి వద్ద 'దసరా మండపం' వద్దకు స్వామివారిని తీసుకువెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రాపత్తు ఉత్సవంలో కోలాటాలు, భజనల మధ్య స్వామివారు వేంచేయగా, కళాకారుల సంగీత గానం, నృత్యాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.దామోదర్రావు సహకారం అందించగా, మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా. ఎస్. ఎల్. కాంతారావు, డా. బి. సుబ్బరాజు, ఎస్.ఎన్.వి రామారావు, డా. వి. రాజశేఖర్, డా. జి.వి.వి. సుదర్శన్రావు, డా. జయభారతి, డా. ఏ మోహన్రావు, డా. బి. సీతారామరాజు, జి.రాజారెడ్డి, పి.రమేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సిపిఐ శతవసంతోత్సవ ముగింపు సభను జయప్రదం చేద్దాం

## రావులపల్లి రవికుమార్



భద్రాచలం జనవరి 09 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఖమ్మం నగరంలో జరిగే సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేద్దామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ దేశ స్వతంత్రానికంటే ముందే సిపిఐ కాన్పూర్ లో ఆవిర్భవించిందని, స్వదేశ ఆకాంక్షను ప్రజల్లో రగిలించేందుకు పాటుపడిందని చెప్పారు. భారత స్వతంత్ర సంగ్రామంలో అనేకమంది యువకిశోరాలు ప్రాణ తర్పణం చేశారని, ఆనాటి నుండి ఈనాటి వరకు ఎర్రజెండా అలుపెరగని పోరాటాలు ప్రజల పక్షాన చేస్తుందని అన్నారు. ఈ వంద ఏళ్లలో అనేక త్యాగాలు, పోరాటాల నడుమ పార్టీ ప్రయాణం సాగిందని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలో ఉండే ఎర్రజెండాను ఎప్పటికీ ప్రజలు ఆదరిస్తూనే ఉంటారని. పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాబోయే రోజుల్లో నూతన స్ఫూర్తితో ముందుకు సాగుదామని అన్నారు. ఈనెల 18న ఖమ్మంలో 5 లక్షల మందితో జరిగే సభకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, సభ విజయవంతానికి మన ప్రాంతం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు, పట్టణ కన్వీనర్ మా రెడ్డి శివాజీ, ఏఐటిసి పట్టణ నాయకులు కంభం మెట్టు శ్రీను, జిల్లా సమితి సభ్యులు సాధన పల్లి సతీష్, భద్రాద్రి వెంకటేశ్వరరావు, ఎస్వీఎస్ నాయుడు, మిసాల భాస్కరరావు, మహేష్, త్రిమూర్తులు, కొండబాబు, శోభన్, రామారావు, సీతారామ రాజు, వెంకటమ్మ, భాస్కర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ మినిస్టర్స్ కప్పు టార్చ్ ర్యాలీ ప్రారంభించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



కల్లూరు జనవరి 09(జనం సాక్షి) క్రీడాజ్యోతి పరుగు పందెం చీఫ్ మినిస్టర్స్ కప్పు 2026 సెకండ్ ఎడిషన్ లో భాగంగా క్రీడాజ్యోతి టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత, ఖమ్మం జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులతో కలిసి క్రీడాజ్యోతి ప్రజ్వలన చేసి ర్యాలీ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు. కల్లూరులోని నూతన బస్టాండ్ నుంచి ప్రారంభమైన చీఫ్ మినిస్టర్స్ కప్ టార్చ్ ర్యాలీ మినీ స్టేడియం వరకు కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ కుమార్ పసుపులేటి వీర రాఘవయ్య , ఎస్కే గౌస్ వ్యాయామ ఉపాధ్యాయులు రాధాకృష్ణ తులసి అప్పారావు పద్మ మహేష్ సీనియర్ క్రీడాకారులు స్టేడియం కోచ్ తలపు రెడ్డి గౌతమ్ గోపి శ్రీనివాస్ నాగబాబు తదితరులతోపాటు ఈ ర్యాలీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల , సాంఘిక సంక్షేమ గురుకుల , పేరు వంచ , చంద్రుపట్ల, పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు .

# మారుతి సుజుకి షోరూమ్ ఉద్యోగ,కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



ఖమ్మం రూరల్,జనవరి 09(జనంసాక్షి) : మండలంలోని పెద్దతండా వద్ద గల మారుతి సుజుకి షోరూం యాజమాన్యం పట్టుదలకు వెళ్లకుండా ఉద్యోగ,కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమళ్ళపల్లి మోహన్ రావు అన్నారు. ఉద్యోగ,కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత నాలుగు రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న కార్మికులనుద్దేశించి మోహన్ రావు శుక్రవారం మాట్లాడారు. మారుతి సుజుకి అండ్ పరమశివ షోరూం కార్మికులు గత 22 ఏళ్లుగా వివిధ కేటగిరీలో 140 మంది పనిచేస్తున్నారని వారికి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఈనెల 5వ తేదీన ఉదయం 9 గంటలకు షోరూం నష్టాల్లో ఉంది మీరు వేరే పని చూసుకోండని యాజమాన్యం సెల్ ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం ఇవ్వడం దుర్మార్గమన్నారు. 140 మంది కార్మికులు 22 ఏళ్లుగా ఒక సంస్థను నమ్ముకొని పనిచేస్తుంటే వాళ్ళని అర్ధాంతరంగా తొలగించడం మంచి పద్ధతి కాదన్నారు. షో రూమ్ ఉద్యోగ,కార్మికులకు యాజమాన్యం న్యాయం చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వారికి వివిధ రకాల బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి, సీఐటీయూ నాయకులు మల్లికార్జునరావు, కర్లపూడి వెంకటేశ్వర్లు, సంస్థ ఉద్యోగ, కార్మికులు నాగ శ్రీనివాస్ రావు, రాందేవ్, వెంకటేశ్వరరావు, సక్రుపాషా, భరద్వాజ, కృష్ణ, నవీన్, రజిత, నరసింహారావు, ప్రసాద్, ప్రకాష్, ప్రవీణ్ కుమార్, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పా (లడ్డ)

బూర్గంపహాడ్ జనవరి 09 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఐ కార్యాలయంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల గోడ పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. భారత గడ్డపై సిపిఐ పార్టీ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా 2026 జనవరి 18 మధ్యాహ్నం రెండు గంటలకు గొప్ప ప్రజా ప్రదర్శన, 3 గంటలకు భారీ బహిరంగ సభ గోడ పత్రికలను జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పా వెంకటేశ్వరరావు (లడ్డ), జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సబ్బా నాగేశ్వరరావు, భాస్కర్ నగర్ శాఖ కార్యదర్శి వంకాయలపాటి నాగేశ్వరరావు, బసవ అప్పక్యాంప్ యువజన నాయకుడు వహీదు తదితరులు శుక్రవారం గోడపత్రికలను ఆవిష్కరించారు.



## పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



అన్నపురెడ్డిపల్లి జనవరి 9 (జనంసాక్షి)

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో యర్రగుంట గ్రామం లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటాలను ఎగం వేయడం, ఆట పాటలు వంటివి నిర్వహించారు. ఈ సంబరాలలో పెద్దిరెడ్డి గూడెం పంచాయితీ సర్పంచి సున్నం నాగభూషణం,ఉపసర్పంచ్ వేముల నరేష్ గ్రామ పెద్దలు రమణ మాజీ సర్పంచ్ సున్నా బసవయ్య పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండేటి ఆనందకుమార్ ఉపాధ్యాయ బృందం సర్పంచి ఉపసర్పంచ్ లను శాలువ లతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకుని ఈ ప్రాంతానికి సర్పంచు కావటం ఆనందంగా ఉందని తెలిపారు.ఉప సర్పంచి మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుత్తెన శంకర్ మహాదేవన్, సునందరెడ్డి, శాంతకుమారి, బాబూరావు, వెంకటేశ్వరరావు, బాలు, వసంత, ప్రమీల రాణి, సుశీల, పద్మ, మోతీలాల్, ప్రసాద్, శ్రీనివాసరావు, శిరీష, మిరహున్నిసా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 12 న తిరునాళ్ల జాతర షాపుల వేలం పాట



కల్లూరు జనవరి 09 (జనంసాక్షి)

శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం శివాలయం ఆలయంలో ఫిబ్రవరి 14 మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా జరిగే జాతరలో షాపులు ఏర్పాటు చేసుకునేందుకు ఈ నెల 12వ తేదీన ఆలయం ప్రాంగణంలో 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయం ఈవో ఎస్ డి వి ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ఆయా షాపులకు సంబంధించి లడ్డు ప్రసాదం పాట కు పదివేలు ధరావత్తు, మిఠాయి షాపుకు 20వేలు ధరావత్తు, కొబ్బరికాయల షాపుకు 10వేలు, కొబ్బరి చిప్పలు వేరుకొనే హక్కు కోసం 3000 వేలు, పార్కింగ్ 15వేలు , జెయింట్ వీల్ ఎగ్జిబిషన్ కు 50వేలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు. ఈ వేలం పాట కాలపరిమితి ఫిబ్రవరి 14 నుండి 17 వరకు ఉంటుంది. దేవాలయం నిబంధనలు వర్తిస్తాయి అని పేర్కొన్నారు.

## స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా కల్లోజి



అన్నపురెడ్డిపల్లి జనవరి 9 (జనంసాక్షి)

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన కల్లోజి అచ్చయ్య ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు బనపూడి జపాన్ రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో జిల్లా కార్యదర్శిగా అచ్చయ్య ను ఎన్నుకోవడం జరిగింది. దమ్మపేట మండలం టి.యం గుంపు యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో ఎన్నిక కావడంతో ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కల్లోజి అచ్చయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యలు కోసం కృషి చేస్తానని అన్నారు. జిల్లా స్థాయిలో ఇంత బాధ్యత రావడం ఉపాధ్యాయ వృత్తిపై మరింత బాధ్యత పెంచింది అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దేవరకుంట సైదులుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి నర్స్ గౌడ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు



మణుగూరు, జనవరి 09(జనంసాక్షి):

పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు వైద్య సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే ఇంటి వద్ద పాయం వెంకటేశ్వర్లు కు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎంఓ డాక్టర్ గౌరీ ప్రసాద్, అప్తాల్మిక్ ఆఫీసర్ గంజికుంట్ల సంజీవరావు ఎల్ డి సి ఉపేందర్ శాలువ కప్పి స్వీట్ అందచేసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఆసుపత్రిలో జరుగుతున్న వైద్య సేవలను గూర్చి ఎమ్మెల్యే కి వివరించటం జరిగింది. ఆసుపత్రిలో జరుగుతున్న సుఖప్రసవాలు ఆపరేషన్, చిన్నపిల్లలకు, అందుతున్న వైద్య సేవలు డయాలసిస్ పేషెంట్లకు అందుతున్న డయాలసిస్ సేవలు ఇంకా ఇతర సేవలు గురించి ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది. మణుగూరు ఏరియా ఆసుపత్రిలో మంచి వైద్యం అందుతుందని, ప్రజల నుంచి మంచి స్పందన ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆసుపత్రి వైద్యులను వైద్య సిబ్బందిని అభినందించారు.



## యువత క్రీడల్లో రాణించాలి

### జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన యువనేత సిద్ధార్థ

మిర్యాలగూడ,జనవరి 09,(జనంసాక్షి)

యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక శారీరక వికాసాన్ని పెంపొందిస్తాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, యువనేత నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శుక్రవారం మాడుగుల పల్లి మండలం గుర్రప్ప గూడెంలో జిపిఎల్ -111 జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. యువకులు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం క్రీడాకారులతో కలిసి బౌలింగ్,బ్యాటింగ్ చేసి ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమం లో పాలుట్ల బాబయ్య, మిర్యాల మధుసూదన్, మారుతి వెంకట్ రెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, మోహన్ దాస్, డి నాగరాజు, సిలువేరు శంకర్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇకమీదట అన్ని ఆడదూడలే పుడతాయి..

బూర్గంపహాడ్ జనవరి 09 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- పశువులకు కృత్రిమ గర్భ ధారణ ద్వారా కేవలం ఆడదూడలు మాత్రమే పుడతాయని పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ అన్నారు. పశువైద్య, పశుసంవర్ధక శాఖ మరియు డి ఎల్ డి ఏ వైరా వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామాలలో ఉచిత గర్భ గర్భకోశ వ్యాధుల పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి సర్పంచ్ బానోత్ సరోజ, ఉప సర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యి రైతులందరూ ఈ పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొత్తం 35 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స నిర్వహించారు. 140 మేకలకు నట్టల నివారణ మందులు, పలు రకాల వ్యాధులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పశు వైద్య కేంద్రం, సారపాక పశువైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకన్న బాబు, గోపాలమిత్రలు నాగరాజు, నాగేశ్వరరావు, సూపర్వైజర్ జకరయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి గ్రామ ప్రజలకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. కృత్రిమ గర్భ ధారణ ద్వారా కేవలం ఆడదూడలు మాత్రమే పుట్టేటువంటి వీర్య నాళికలు 150 రూపాయలకే అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## భక్తులకు అన్న ప్రసాద వితరణ

మధిర, జనవరి 9 (జనంసాక్షి):

మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది.అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దాతలు మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. కీర్తిశేషులు పల్లపోతు శ్రీనివాసరావు,సరోజ కుమారుడు పల్లపోతు మనోజ్ రాహుల్ గ ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు,దాచేపల్లి ముత్యాలు, చెదె రామకోటేశ్వరరావు,నెరెళ్ల శ్రీనివాసరావు,దాచేపల్లి రాము,మహంకాళి వెంకట శ్రీనివాసరావు, భవిరిశెట్టి సాంబశివరావు,వేముల నవీన్ కుమార్,కొల్లాశ్రీనివాసరావు,కొత్తమాసు రామారావు,సముద్రాల పాపారావు,డోకుపర్తి జగన్మోహిని,గార్లపాటి సత్యనారాయణ,పల్లపోతు లీలావతి,పల్లపోతు గోపాలకృష్ణమూర్తి,జల్లా రాధాకృష్ణమూర్తి,నంబూరు మురళి,వెచ్చరామకృష్ణ, జంగాల మురళి,చల్లా



సుధాకర్ తదితరులుపాల్గొన్నారు.

# దేశ యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద

## ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహాన్



**మిర్యాలగూడ, జనవరి 09,( జనంసాక్షి)**
దేశ యువతకు సన్మార్గాన్ని, లక్ష్యసాధనను చూపిన మార్గదర్శి స్వామి వివేకానందదేనని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహాన్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం ఏబీవీపీ మిర్యాలగూడ నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక సినాప్స్ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు దేశ యువతకు మార్గదర్శనం అన్నారు. ఆత్మనూన్యతతో బాధపడుతున్న భారతీయులకు వారిలో ఉన్న శక్తిని తట్టి లేపి కార్యసాధకులుగా, కర్తవ్యసాధకులుగా మలిచిన ఘనత స్వామి వివేకానంద ది అన్నారు. ఆయన ప్రేరణతో స్వతంత్ర సంగ్రామంలో బాలగంగాధర్ తిలక్, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి వారు ఎందరో ప్రేరణ పొంది భారతీయులకు దార్శనికులయ్యారని అన్నారు. చికాగో సర్వమత సమ్మేళనంలో ఆయన చేసిన ప్రసంగం ప్రపంచాన్ని భారత్ వైపు తొంగి చూసేలా చేసిందన్నారు. స్వామి వివేకానంద ప్రేరణతో ఏర్పడిన ఏబీవీపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచి దేశం కోసం పనిచేస్తుందన్నారు. విద్యార్థులు యువత వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫార్మా విషన్ కో కన్వీనర్ శివ, నగర శాఖ సంయుక్త కార్యదర్శి మనోజ్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.



## సేయింట్ మేరీస్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

### ప్రకృతితో ముడిపడి ఉన్న మన పండుగలు, ఆచారాలు భవిష్యత్ తరాలకు తెలపాలి: బల్ల నక్షత్రం,ప్రిన్సిపాల్

**దేవరకొండ, జనవరి 09(జనంసాక్షి)**
ముందస్తు సంక్రాంతి సంబరాలు సెయింట్ మేరీస్ హై స్కూల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందస్తు సంక్రాంతి వేడుకలు అట్టహాసంగా విద్యార్థినీ విద్యార్థుల నృత్యాలు, పాటల మధ్య జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో అన్ని రకాలైన సాంస్కృతిక కార్యకలాపాలు విద్యార్థులకు నిర్వహిస్తూ?వారిలో మన పండుగల పట్ల మన భారతీయ సంస్కృతి పట్ల అవగాహన కల్పిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ బల్ల నక్షత్రం తెలిపారు. విద్యార్థులతో కలిసి భోగి మంటలు వేసి, సంక్రాంతి పండుగ గొప్పదనాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది రేఖ, లక్ష్మి,సునంద, స్వాతి,రమణ,బాల,జబ్బార్, రంజాన్ బేగ్, నవీన్, కొండల్, చందర్, అబ్దుల్ రజాక్,లింగం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వివేకానందుడి మాట -ఏబీవీపీ బాట

దేవరకొండ, జనవరి 09(జనం సాక్షి)
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .కార్యక్రమంలో రాష్ట్ర కార్యసమితి సభ్యులు హనుమాన్ మాట్లాడుతూ నేటి యువతకు స్వామి వివేకానంద ఆలోచనలు,సేవ భావం,దేశభక్తి,ఆత్మవిశ్వాసం, ధర్మం,జ్ఞానం ఇవే నూతన భారత నిర్మాణానికి అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపి,విద్యార్థి నాయకులు రాకేష్,కైలాష్,రాజేష్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయల స్కాలర్ షిప్ అందజేత



**చిలుకూరు,జనవరి 09(జనంసాక్షి):**
మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత 10 సం.ముల నుండి పదవ తరగతిలో 60 మందికి పైగా విద్యార్థులు పరీక్ష వ్రాయడంతో మంచి ఉఖంతో ఉత్తీర్ణత సాదించారు. ఈ సంధర్భంగా పాఠశాలలో చదివె పేద విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు, పోటీతత్వాన్ని చదువులో పెంపొందించాలని ఉద్దేశ్యంతో కీ.శే. పొందూరి యాదమ్మ, నారాయణ జ్ఞాపకార్థం వారి యొక్క కుమారులు పొందూరి ప్రభాకర్ రావు భార్య అరుణ, రామాకోటేశ్వరావు భార్య తులసి,పొందూరి పాపారావు భార్య భానుమతి మరియు కుమార్తెలు కట్ట పుల్లమ్మ,బత్తినేని లక్ష్మి వారు కలిసి ఒక లక్ష రూపాయలను పాఠశాల పేరు మీరు డిపాజిట్ చేశారు. దానిపై వచ్చే వడ్డీని ప్రతి సం.ము 10వ తరగతిలో ఫస్ట్, సెకండ్ వచ్చిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ రూపంలో అందించనున్నారు. ఈ సంధర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎ కరుణా కర్ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలకు ఇది ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ధన్యవాధాలు తెలియజేశారు.



## దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్

**హాలియా. జనంసాక్షి జనవరి 9**
హాలియా పట్టణం, అనన్య వెంచర్ నందు కాంగ్రెస్ నాయకులు పొదిల్ల కృష్ణ గారి మాతృమూర్తి పొదిల్ల జానకమ్మ గారి దిశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, పొదిల్ల శ్రీను, సురబి రాంబాబు,దుర్గా రావు, మాతంగి కాశయ్య,పోతునూరు సర్పంచ్ పెండ్యాల సంతోష్ రావు, కారంపుడి రాజు, తదితరులు పాల్గొన్నారు..

## ఎస్. వెంకటాపురంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు: సర్పంచ్ రామాచారి



**గుర్రంపోడు: జనవరి 09 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం ఎస్. వెంకటాపురం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ రామాచారి ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలు మరియు పొదలను తొలగించే పనులను ప్రారంభించారు.గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్లు , గ్రామములో చెత్తా చెదారం పేరుకుపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిని గమనించిన సర్పంచ్, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాలను శుభ్రం చేయించారు. గ్రామాన్ని సుందరంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దివంగత నేత మాజీ శాసనసభ్యులు నోముల నర్సింహయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



**హాలియా జనం సాక్షి. జనవరి 09**
నిడమానూరు మండలం, వేంపాడ్ స్టేజీ నందు దివంగత నేత మాజీ శాసనసభ్యులు నోముల నర్సింహయ్య గారి 70 వ జయంతి సందర్భంగా.. వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఢ నోముల లక్ష్మి గారు ఢ రాష్ట్ర నాయకులు సాధం సంపత్ కుమార్ ఈ కార్యక్రమంలో వీరితో పాటు నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు,మహిళా మనులు, కార్యకర్తలు, నోముల అభిమానులు పాల్గొన్నారు..



## వంకమమిడి విద్యుత్ సబ్‌స్టేషన్ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, జనవరి 9 (జనంసాక్షి):**
భూదాన్ పోచంపల్లి మండలం వంకమమిడి గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వంకమమిడి గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు వల్ల రైతులకు, గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చ శ్రీనివాస్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్,నాయకులు సామ మోహన్ రెడ్డి, సుర్వి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర ప్రతిభకు వేదికగా జాస్ టాలెంటో ఫియెస్టా ముఖ్య అతిథిగా గ్రంథాల చైర్మన్ అవేస్ చిస్తీ ధన్యవాదాలు తెలిపిన ప్రెసిడెన్సీ గ్రూప్స్ ఆఫ్ చైర్పర్సన్ తీగల జయలక్ష్మి





**భువనగిరి,జనవరి 09(జనంసాక్షి)** ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న బచ్పన్ స్కూల్, అకాడెమిక్ హైట్స్ స్కూల్ మరియు హ్యాపీ మెడోస్ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన “జాస్ టాలెంటో ఫీస్టా 2026” ప్రతిభా ప్రదర్శన కార్యక్రమం 8,9లో సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. నర్సరీ నుండి 10వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి తనలోని ప్రత్యేక ప్రతిభను ప్రదర్శించుకునే ఒక స్వేచ్ఛాయుత వేదికగా రూపొందించ బడింది. విద్యార్థులు తమ సంవాద నైపుణ్యాలు, అకాడెమిక్ పరిజ్ఞానం, సృజనాత్మకత, గణిత మరియు తార్కిక ఆలోచనా శక్తి, ప్రజెంటేషన్ స్కిల్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్, నృత్యం మరియు సంగీతం, సైన్స్ ఎక్స్పెరిమెంట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ తయారీ, నాటక ప్రదర్శనలు, తెలుగు హిందీ ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు, జనరల్ నాలెడ్జ్, కోడింగ్ మరియు టెక్నికల్ స్కిల్స్ వంటి విభిన్న అంశాలలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్అవేస్ చిస్తి, డిడ్డి బాలాజీ, హాజరై తిలకించారు. విద్యార్థుల ప్రతిభ చూసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలలోనే కాకుండా అన్ని కోణాలలో సమగ్రంగా అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దడమే తమ సంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు. అందుకే ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు కోడింగ్, సైబర్ సెక్యూరిటీ, ఫైనాన్స్, ఎంట్రప్రెన్యూర్షిప్ వంటి ఆధునిక నైపుణ్యాలలో శిక్షణ ఇస్తున్నామని, అలాగే గణిత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అబాకస్, వేదిక్ మ్యాథ్స్, బేసిక్ మ్యాథ్స్ శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. పోటీ ప్రపంచానికి విద్యార్థులు సిద్ధంగా ఉండేందుకు మ్యాథ్స్ మరియు సైన్స్ ఫౌండేషన్ కోర్సులు, భద్రత కోసం కరాటే శిక్షణ, ఆరోగ్యానికి క్రీడలు, మానసిక ఉల్లాసం మరియు సృజనాత్మకత కోసం నృత్యం, సంగీతం వంటి కార్యక్రమాలను కూడా భాగంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని జాస్ టాలెంటో ఫియెస్టాను విజయవంతం చేశారు. ఈ ఉత్సవం ప్రతి పిల్లవాడు ప్రత్యేకమైనవాడే అన్న భావనను సమాజానికి చాటిన ఒక విద్యా ఉత్సవంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.



## యం కే ఆర్ విద్యార్థుల సంక్రాంతి సంబరాలు

ప్రకృతితో ముడిపడి ఉన్న మన పండుగలు, ఆచారాలు భవిష్యత్ తరాలకు తెలియాలనే ఉద్దేశంతో కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించామని ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి తెలిపారు. శుక్రవారం కళాశాలలో డబ్ల్యూ ఈ సి సెల్ (ఉమెన్స్ ఎంపెర్మెంట్ సెల్ ) ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత, సంప్రదాయాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

జనం సాక్షి , దేవరకొండ

# మున్సిపల్ ఎన్నికల సమరానికి కాంగ్రెస్ సన్నద్ధం

## నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, జనవరి 9 (జనం సాక్షి):** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పోచంపల్లి మున్సిపాలిటీలోని 13 వార్డులలో 13కి 13 కౌన్సిలర్ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా స్పష్టమైన ప్రణాళిక రూపొందించామని, పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఎన్నికలలో విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు సమైక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, తడక రమేష్, మర్రి నర్సింహా రెడ్డి, వార్డు అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యం లో మెగా హెల్త్ క్యాంప్





**భువనగిరి, జనవరి 09 (జనంసాక్షి)** యదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి గ్రామం గ్రామ పంచాయతీ ఆవరణలో సంపూర్ణ సురక్ష కేద్రం ఆధ్వర్యం లో మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంప్ లో బీపీ,షుగర్, హెచ్ఐవి,సిఫిలిస్,హెపటైటిస్ బి, సి,మరియు రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా మున్సిపల్ కమీషనర్ రాంగోపాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున యిలాంటి క్యాంప్ లను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు తెలియచేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన ఊపిరితిత్తుల సమస్యలు బాగా వస్తుండడం వలన టీబీ పరీక్షలు ప్రతి ఒకరు చేయించుకోవాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ తెలియజేశారు. సిపిఎం సంజీవ మాట్లాడుతూ ఎస్ ఎస్ కే నిర్వహించే క్యాంపులలో పరీక్షలే కాకుండా వెంటనే ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మందులను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఐఎస్ సంపత్ అయ్యా మాట్లాడుతూ పి ఈ పి, వీఆర్ఈపి, గురించి అవగాహన కనిపించారు. మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యామిని పరీక్షలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేష్ రెడ్డి,ఎస్ ఎస్ కే మేనేజర్ రమనేశ్వరి, ఎం ల్ హెచ్ పి డాక్టర్ కొండ మురళి, ఆయుష్మాన్ డాక్టర్ కవిత, డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎం సైదులు, చంద్రమౌళి, ముత్యాలు, సూపర్వైజర్ విజయ, టీబి సూపర్వైజర్ శాంతి, నటేష్, ఎల్ డబ్ల్యూ ఎస్ సూపర్వైజర్ .బాలజ్యోతి, ఎస్ ఎస్ కె సోనియా, కే వాణి, మరియు ఏఎన్ఎంలు, ఆశ ఏఎన్ఎం లు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వీరబొయిన అనసూర్యకు నివాళులు అర్పించిన ప్రముఖులు



**నూతనకల్ జనవరి 9( జనంసాక్షి)** నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరబొయిన వెంకన్న తల్లి వీరబొయిన అనసూర్య అనారోగ్యం తో మృతిచెందందం జరిగింది .వారి పార్థివా దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరబొయిన అనసూర్య మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోరుగంటి రామకిషన్ రావు, కొంపెల్లి మల్లారెడ్డి, పగ్గిళ్ల అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ సోషల్ మీడియా మండల కోర్డినేటర్ బోల్క సైదులు యాదవ దరిపెల్లి వీరన్న, ,పచ్చిపాల వెంకన్న యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు బంటు బద్రి, పాల్వాయి నాగరాజు, బద్దం ప్రశాంత్ సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ సాయి, బోల్లేపల్లి సాయి , గ్రామ కాంగ్రెస్ నాయకులు ,సురుగు రామచంద్రు, గుగులోతు రవి, మేకల రమేష్, వీరన్న, బాలు, యర్రయ్య, శేఖర్, సందీప్, నాగరాజు, యల్లయ్య,పేద్ద గోల్ల లింగయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రవి,రామచంద్రు, బాలు నాయక్, వీరన్న, సురేష్, గంగన్న, మల్లయ్య,గంగాధర్, లింగయ్య గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## కోదాడలో 10వ తేదీన జరిగే కర్ల రాజేష్ సంతాప సభను జయప్రదం చేయాలి

**చిలుకూరు,జనవరి 09(జనంసాక్షి):** మండలంలోని పోలేనిగూడెం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద కర్ల రాజేష్ సంతాప సభ సమాయత్త సమావేశాన్ని ఎమ్ఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ ఎమ్ఆర్పిఎస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ దళిత యువకుడు కర్ల రాజేష్ మరణానికి కారణమైన ప్రతి పోలీసుపై ఎస్సీ–ఎస్టీ అట్రాసిటి చట్టం క్రింద మర్డర్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుని వారిని సర్వీసుల నుండి తొలగించేదాకా పోరాటం సాగిస్తామని అన్నారు. ఎమ్ఆర్పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురై మరణించిన కోదాడ పట్టణ యువకుడు కర్ల రాజేష్ సంతాప సభను వేలాది మందితో కోదాడ పట్టణంలో నిర్వహిస్తున్నామని ఈ సభను జయప్రదం చేయడానికి మాదిగలు, ప్రజాస్వామిక వాదులు, ఇంటికొక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్పి జాతీయ నాయకులు వంగూరి ఆనంద్ రావు మాదిగ, ఎమ్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, ఎమ్ఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్ఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మండల నాయకులు మెరిగ రామారావు మాదిగ, సిద్దెల పిచ్చయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.